మలేరియా ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

నిర్మల్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నయనారెడ్డి

ఎదులాపురం : కరపత్రాలు విడుదల చేస్తున్న డీఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ

నిర్మల్ చైన్‌గేట్ : నిర్మల్‌లో ర్యాలీ తీస్తున్న అధికారులు, వైద్య సిబ్బంది

ఇంద్రవెల్లి: ర్యాలీ తీస్తున్న డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది

కుంటాల: ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 25 : నిర్మల్ జిల్లాలో మలేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నయనారెడ్డి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్మల్‌లో గురువారం అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాకుండా అందరూ అంకితభావంతో పని చేయాలన్నారు. నిర్మల్ పక్కనే ఉన్న ఇతర జిల్లాలో మలేరియా కేసులు నమోదవుతున్న దృష్ట్యా మరింత అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ దోమల నివారణ, నియంత్రణ, వ్యాధి లక్షణాల గూర్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, జిల్లా విస్తరణ, మీడియా అధికారి రవీందర్, సబ్ యూనిట్ అధికారులు కన్నయ్య, రాజు, వేణురావు, ఆరోగ్య పర్యవేక్షకులు భోజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆరోగ్య సహాయకులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలో మలేరియా దినోత్సవంపై అవగాహన ర్యాలీ తీశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కుండీలో, టైర్లలో నీటి నిలువ ఉండకపోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల బెడదను నివారించుకోవాలని కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శృతి రెడ్డి సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సంతోషి రాణి, ఏఎన్ఎం సక్కుబాయి, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, కిషన్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, ఉన్నారు.

ఇచ్చోడ, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మలేరియా వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో డాక్టర్ సాగర్, వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

శుభ్రత పాటిస్తేనే మలేరియా నిర్మూలన

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 25: గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా శుభ్రతను పాటిస్తేనే మలేరియా నిర్మూలన చేయడం సాధ్యమని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ర్యాలీ తీశారు. ప్రజలకు పారిశుధ్యంతో పాటు శుభ్రత, మలేరియా నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సందీప్, హెల్త్ సూపర్ వైజర్ జాదవ్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్, ఏప్రిల్ 25: నార్నూర్ మండలం ఖంపూర్, గాదిగూడ మండలం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి పవార్ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కాశీరామ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ సన్నీత్, హెచ్‌ఈవో వేణు గోపాల్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మలేరియా కేసులు లేవు

ఎదులాపురం, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్ జిల్లాలో మలేరియా కేసులు లేవని, నిర్లక్ష్యం వహిస్తే మళ్లీ విజృంభించే అవకాశం ఉందని ఇందుకు వారంలో రెండు రోజులు పాటు డ్రైడే నిర్వహించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సమ సమాజం దిశగా మలేరియా రహిత ప్రపంచ నిర్మాణం అంశంపై గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలు, సీవోలు, ఏఎన్ఎంలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో మలేరియా కేసులు నమోదు కావడం లేదని ఇందుకు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ర్యాపిడ్ ఫీవర్ సర్వే, ప్రజలకు అవగాహన కల్పించడంతోనే సాధ్యమైందన్నారు. 2030 నాటికి దేశంలోనే మలేరియా నిర్మూలించడానికి ఎన్‌వీబీడీసీపీ పని చేస్తుందన్నారు. మలేరియా ప్రభావిత మండలాలు గాదిగూడ, నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండలో ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, జిల్లా మలేరియా అధికారి మెట్‌పెల్లివార్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్లు అవిషన్, సాయి, డీపీఎం అనిల్, ఎస్‌వో బ్రహ్మానందరెడ్డి , సబ్ యూనిట్ ఆఫీసర్ రఘునాథ్, కన్సల్టెంట్ షాబానాజ్, మలేరియా సూపర్‌వైజర్ అనిల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

కుభీర్, ఏప్రిల్ 25 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వ్యాప్తి చెందవని దోమల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రతే కారణమని అంగన్‌వాడీ టీచర్ గోరేకర్ సత్యశీల తెలిపారు. గురువారం కుబీర్‌లోని ఎస్సీ కాలనీ అంగ న్‌వాడీ కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు.

జైనథ్ : కొటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాంసి: కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

జైనథ్, ఏప్రిల్ 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలను నమ్మించి గద్దెనెక్కిందని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. గురువారం కౌట గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగుల రుక్మన్న, నాయకులు కోరెడ్డి నర్సింగ్, గిమ్మ ఎంపీటీ కోల భోజన్న, పాల్గొన్నారు.

తాంసి, ఏప్రిల్ 25 : తాంసి(బీ) గ్రామంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ స్వప్న రత్న ప్రకాశ్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తలమడుగుతో పాటు రుయ్యాడి గ్రామంలో నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కేదారేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్‌రావ్, నాయకులు అభిరాంరెడ్డి, గంగాధర్, ప్రకాశ్, ఆశన్న యాదవ్, రాంకిషన్, ప్రకాశ్‌రెడ్డి, దేవ్‌రావ్, గజానన్ పాల్గొన్నారు.

భీంపూర్, ఏప్రిల్ 25 : కరంజి(టీ), కరణ్‌వాడి గ్రామాల్లో భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగయ్య, నాయకులు నరేందర్‌యాదవ్, కల్చాప్‌యాదవ్, హనుమద్దాసు, మహేందర్, లస్మన్న , సంజీవ్‌రెడ్డి , విఠల్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ : ఒకరి మృతి

భైంసాటౌన్, ఏప్రిల్, 25 : సిరాల గ్రామ సమీపంలో ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. తానూర్ మండలం బోంథ్రట్ గ్రామానికి చెందిన గంగాప్రసాద్(23) తన ద్విచక్రవాహనంపై భైంసా వైపు వెళ్తుండగా ఝరి గ్రామానికి చెందిన ప్రకాశ్ ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో గంగాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రకాశ్ ద్విచక్రవాహనంపై వస్తున్న అర్చనకు స్వల్ప గాయాలు కాగా, ప్రకాశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

సోన్, ఏప్రిల్ 25 : నిర్మల్ మండలం కొండాపూర్ గ్రామ సమీపంలోని హుండాయ్ షోరూం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... గురువారం వేకువజామున ఎన్‌హెచ్ 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు పోలీసులు తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. యువకుడి వయస్సు 30-35 సంవత్సరాల మధ్య ఉండి బనియన్, ప్యాంటు ధరించి, కుడి చేతిపై పచ్చబొట్టు, గుండు తీయించుకొని ఉన్నాడు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇతని వివరాలు గుర్తు తెలిసినట్లయితే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

2007 క్వింటాళ్ల జొన్నల కొనుగోలు

బోథ్, ఏప్రిల్ 25 : బోథ్ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న జొన్నల కొనుగోళ్లు గురువారం వరకు 2007 క్వింటాళ్ల కొనుగోలు చేసినట్లు కేంద్రం ఇన్‌చార్జిలు గోలి స్వామి, బారే భూషణ్ తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన 111 మంది రైతులకు చెందిన 4014 బస్తాల జొన్నలు కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.3180 చెల్లిస్తూ కొనుగోలు చేశామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రైతులు జొన్నలు అమ్మకానికి తీసుకురావాలని సూచించారు.

జిల్లా జడ్జికి సన్మానం

బోథ్, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీవీఆర్ వరప్రసాద్ బదిలీపై కామారెడ్డికి వెళ్తున్న సందర్భంగా గురువారం బోథ్ బార్ అసోసియేషన్ తరపున కోర్టులో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ విరమణ సహజమే అన్నారు. కార్యక్రమంలో బోథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్ పాండే, ప్రధాన కార్యదర్శి అంగద్ కేంద్రె, సభ్యుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 25 : ఓటర్లకు ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని సిరికొండ తహసీల్దార్ విజయ్‌కుమార్ బీఎల్‌వోలకు సూచించారు. గురువారం సిరికొండలోని తహసీల్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటర్ స్లిప్స్ అందించి ఓటుపై అవగాహన కల్పించాలన్నారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం ఓటు నమోదు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పెండింగ్ జీపీఎఫ్ బిల్లులు విడుదల చేయాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 25 : జీపీఎఫ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ అన్నారు. గురువారం పెండింగ్ బిల్లులను సకాలంలో విడుదల చేయాలని కోరుతూ జీపీఎఫ్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సారంగపూర్ మండల అధ్యక్షులు పరమేశ్వర్,నాయకులు ఆసీఫ్ అలీ న్నారు.

గడువులోగా ఓటర్ స్లిప్స్ పంపిణీ

తాంసి, ఏప్రిల్ 25 : బీఎల్‌వోలు నిర్దిష్ట గడువులోగా ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని తహసీల్దార్ లక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్‌తో కలిసి గురువారం బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. వచ్చే నెల 8వ తేదీలోపు ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారులు మజర్, అభిలాశ్, సూపర్‌వైజర్లు మహేందర్, నరేశ్, జూనియర్ అసిస్టెంట్ దారవేణి రాఘవేంద్ర పాల్గొన్నారు.

కోదండరాంకు సన్మానం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 25 : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం గురువారం నిర్మల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూమ న్న యాదవ్, జిల్లా అధ్యక్షుడు వినోద్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అనుముల బాస్కర్, తిలక్ రావు, వినోద్ కుమార్, బట్టు రాజు తదితరులున్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌పై కేసు నమోదు

ఎదులాపురం,ఏప్రిల్25: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలనీలో నివాసం ఉంటున్న ఆదిలాబాద్ రెండో బెటాలియన్‌లోని హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఎడిపెల్లి గణేశ్ తన నివాసం దగ్గర ఓ మహిళ ఇంటిలోకి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించగా అతనిపై కేసు నమోదు చేశామని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళతో అసభ్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ గణేశ్‌పై శాఖపరమైన చర్యలకు రిపోర్ట్‌ను పంపడం జరుగుతుందన్నారు.

నిధులు దుర్వినియోగం చేయొద్దు

నర్సాపూర్, ఏప్రిల్ 25 : ప్రభుత్వ పాఠశాలల్లో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఎంపీడీవో తుల పుష్పలత పేర్కొన్నారు. చాక్‌పల్లి గ్రామస్థులు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం చాక్‌పల్లి గ్రామాన్ని అధికారులు సందర్శించారు. ప్రభుత్వపాఠశాలల్లో ఏఈ ధ్రువీకరించిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కిచెన్ హాల్‌ను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కుభీర్, ఏప్రిల్ 25 : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు డీఆర్డీవో విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని రంజని గ్రామంలో ఈజీఎస్ పనులు జరిగే చోటకు వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె కూలీలతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

గుడుంబా స్వాధీనం

కుంటాల, ఏప్రిల్, 25 : మండలంలోని దౌనెల్లి తాండలో ముందస్తు సమాచారం మేరకు ఓ ఇంటిలో అక్రమంగా గుడుంబాను తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే ఘటన స్థలానికి వెళ్లి రూ. 4000 విలువ ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

సమ్మర్ క్యాంపు ప్రారంభం

ఎదులాపురం, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమ్మర్ క్యాంపును హెడ్‌క్వార్టర్ ఆర్ఐ మురళి హాజరై రాజీవుద్దీన్, మసూద్‌తో కలిసి ప్రారంభించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అధ్యక్షతన ఇలాంటి అవకాశాలు జిల్లాకు కల్పించడం అదృష్టమని కొనియాడారు. కార్యక్రమంలో కోచ్ అత్తర్‌ఉల్లా, సహాయ నిర్వాహకుడు విజయ్, ఓరగంటి గౌతమ్ ఉన్నారు.

ఇసుక లారీ సీజ్

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 25 : నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న లారీని అటవీశాఖ అధికారులు సీజ్ చేసినట్లు తహసీల్దార్ శివరాజ్‌సింగ్ గురువారం తెలిపారు. తహసీల్దార్ మామిడి శివరాజ్ తెలిపిన వివరాల ప్రకారం బాసరలో జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం నగేష్‌రెడ్డి అనే వ్యక్తికి ఖానాపూర్ మండలంలోని సోమార్‌పేట్ గ్రామం నుంచి ఇసుక తరలించడానికి రెవెన్యూ శాఖ నుంచి అనుమతి ఇచ్చామన్నారు. కాని నిబంధనలకు విరుద్ధంగా సత్తనపల్లిలోని రాంరెడ్డి పల్లె గ్రామం నుంచి ఇసుక తరలించారని తెలిపారు.

ఖానాపూర్ వాసికి పీహెచ్‌డీ పట్టా

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 25 : ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కీర్తి మహేందర్ ఉస్మానియా యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. సి దయాకర్‌రెడ్డి పర్యవేక్షణలో 'తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణ ఓబీసీల నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశాడు. దీంతో హైద్రాబాద్‌లోని ఉస్మానియా యునివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌వోడి డా. చంద్రునాయక్, బివోఎస్ చైర్‌పర్సన్‌ప్రొఫెసర్ శ్రీలత, ప్రొఫెసర్లు కృష్ణ కూమార్, వెంకటేశ్వర్ల చేతుల మీదుగా పట్టా అందుకున్నట్లు మహేందర్ తెలిపారు.

హుండీ చోరీ

ఎదులాపురం, ఏప్రిల్ 25 : వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్రనగర్ ఓం సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గురువారం తెల్లవారుజామున చోరీ వెలుగు చూసింది. అపార్ట్‌మెంట్ వాసులు కింద ఏర్పాటు చేసుకున్న గణపతి ఆలయంలోని చిన్న హుండీని ఎత్తుకెళ్లారు. మొదట ద్విచక్ర వాహనాలను చోరీ చేయడానికి యత్నించి సాధ్యం కాకా హుండీని ఎత్తుకెళ్లారు. అలాగే భూక్తాపూర్ కాలనీలో ఓ బైక్‌ను చోరీ చేసే క్రమంలో రోడ్డువై వరకు తీసుకువచ్చి వదిలేశారు. ఇదంత అక్కడన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. కాగా ఇది వరకు పట్టణంలో పలుచోట్ల కొందరు మైనర్లు చోరీలకు పాల్పడగా పోలీసులు వారిని నిజామాబాద్‌లోని హోంకు పంపించారు. వారే మళ్లి విడుదలై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వన్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని కేస్లాపూర్, ముత్నూర్, ఇంద్రవెల్లి, దస్నాపూర్, గౌరాపూర్, ధనోరా(బీ), శంకర్‌గూడ, వాల్గోండా, హీరాపూర్, దోడంద, గట్టెపల్లి, గిన్నేరా, మెండపల్లి, ఏమాయికుంట గ్రామాల్లో రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక వాహనంతో ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఓటు హక్కుపై వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఆర్ఐలు మెస్రం లక్ష్మణ్, శిలాబాయి, పంచాయతీ కార్యదర్శులు మహ్మద్ మోతేశం, విజయ్‌కుమార్ ఉన్నారు.

సీఎంఆర్ సరఫరా ప్రక్రియను పూర్తి చేయాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 25 : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సీఎంఆర్ సరఫరా, ధాన్యం కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరాను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గత వారం రోజులుగా మిల్లింగ్ ప్రక్రియను చేపట్టని మిల్లుల నుంచి ధాన్యాన్ని వేరే మిల్లులకు బదిలీ చేయాలని సూచించారు. సీఎంఆర్ సరఫరాలో రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థానం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధరకే ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ఓ నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, డీసీఓ నర్సయ్య, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా మార్కెటింగ్ ఏడీ అశ్వాక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ముథోల్, ఏప్రిల్ 25 : రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని భైంసా డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి అన్నారు. గురువారం ముథోల్‌లోని బస్టాండ్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

ఘనంగా అంబేద్కర్ జయంత్యుత్సవం

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 25 : శ్యాంపూర్ గ్రామంలో అంబేద్కర్, దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించినారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో వత్తలు భాస్కర్, సుదర్శన్, రమేశ్, నాయకులు కాటం రమేశ్, బండి రమణ, రాములు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బైక్ చోరీ

కుంటాల, ఏప్రిల్, 25 : లోకేశ్వరం మండలం రాజుర గ్రామానికి చెందిన రాజశేఖర్ బైక్ చోరీకి గురైందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గురువారం కల్లూరులో గల సాయిబాబా గుడికి దర్శనం నిమిత్తం వచ్చి తన బైక్ హిరో ఫ్యాషన్ ప్రోను గుడి ముందర నిలిపి గుడిలోకి వెళ్లి వచ్చి చూసేసరికి తన వాహనం కనిపించకపోవడంతో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు.

రైతు ఆత్మహత్య

తానూర్, ఏప్రిల్, 25 : మండల కేంద్రానికి చెందిన దొంతుల పోశెట్టి (40) గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పోశెట్టి గత సంవత్సరం కూతురు పెళ్లి చేసి అప్పుల పాలైయ్యాడు. అప్పులు చెల్లించలేక మద్యానికి బానిసై గురువారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయి తన స్వంత చేనులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. మృతుడు భార్య మన్యాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామన్నారు.

కాళ్ల విరల్‌కు పరామర్శ

కాళ్ల విరల్‌ను పరామర్శిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపుర, ఏప్రిల్ 25 : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్‌ను మాజీ మంత్రి జోగు రామన్న గురువారం విఠల్ సగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని నచ్చజెప్పి త్వరగా